1962 వ సంవత్సరంలో వచ్చే తెలుగు చిత్రాలు

ఇప్పటికి తెలుస్తున్న సమాచారాన్ని బట్టి 1962 వ సంవత్సరంలో దాదాపు 80 తెలుగు చిత్రాలు విడుదల కావచ్చునని అనిపించుతోంది.

ఇప్పటికప్పుడే "గుణసుందరి", "స్త్రీ జీవితం", "ఆదర్శమిథునం", "మోహిని రుక్మాంగద" చిత్రాలు విడుదలైనాయి.

జనవరి 26 వ తేదీన జాగృతివారి "వదండి ముందుకు" విడుదల కాబోతున్నది.

జగపతి పిక్చర్స్ పతాకం క్రింద నిర్మించ బడుతున్న "ఆరాధన" సంధ్రాంధ్ర కేంద్రంతటా ఫిబ్రవరి మాసంలో విడుదల చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.

త్వరలో విడుదలకు సిద్ధంగా ఈ క్రింది చిత్రాలున్నాయి:

శ్రీ విజయభారతి వారి "సాక్షాత్ పృథ్వీరాజ్" సి. కె. పి ప్రొడక్షన్స్ వారి "పతి గౌరవము పతివ్రతానందం", రాజలక్ష్మివారి "పైడి కన్నయ్య".

బి. ఏ. ఎస్ వారి "భీష్మ", అంజలి పిక్చర్ వారి "స్వర్ణమంజు", వ్యాస్ ప్రసాద్ మూవీస్ వారి "స్వర్ణ గారి", శ్రీ రాజగోపాలేశ్వరీ వారి "దక్షయజ్ఞం" శ్రీ రామా పిక్చర్స్ వారి "జేబుదొంగలు" విజయా ప్రొడక్షన్స్ వారి "సుందర్యుడు కథ"

విక్రమ్ ప్రొడక్షన్స్ వారి "పెళ్ళి తాంబూలం"— శ్రీ వెంకటేశ్వర ప్రొడక్షన్స్ వారి "శ్రీశ్రీ కల్యాణం" —చక్రపాణి పిక్చర్స్ వారి "గాలిమేడలు" — విజయా గోపాల్ వారి "చిట్టి తమ్ముడు"—శ్రీ శ్రీనివాస ప్రొడక్షన్స్ వారి "టెంపర్ రాముడు" —గోవిందా ప్రొడక్షన్స్ వారి "అజాతశత్రు"

నిర్మాణ దశలో వున్న మరి కొన్ని తాజా చిత్రాలు!

విఠల్ ప్రొడక్షన్స్ వారి "సుడిగుండాలు", "మోహపరాగ", "భక్త కుచేల", ప్రసాద్ ప్రొడక్షన్స్ వారి "మనుష్య విజయం", వి. ఎస్. ఫిల్మ్స్ వారి "భక్త రామదాసు", శ్రీ శివకుమార్ ఫిల్మ్స్ వారి "బాలయోగి", బిగ్బో ప్రొడక్షన్స్ వారి "శ్రీసాక్షాత్కారం", కిరణధ్వజ పిక్చర్స్ వారి "మాయా సంహారాలు", వాహినీ ప్రొడక్షన్స్ వారి "భక్త ప్రహ్లాద", శివాజీ ఫిల్మ్స్ వారి "జ్యోతి", మూవీస్ వారి "జీవనాంధారి", యతిరాజ్ ఆర్ట్స్ వారి "ప్రియురాలు", విక్రమ్ ప్రొడక్షన్స్ వారి "ఆశాజీవులు", "అమరశిల్ప జక్కన్న", డి. పి. ఎస్. పిక్చర్స్ వారి "ప్రేమకానుక", శ్రీ హరిహర ఫిల్మ్స్ వారి "ఆదర్శవివాహాలు" స్వాతీ ఫిల్మ్స్ వారి "తప్పెవరిది", శ్రీ జా ఫిల్మ్స్ వారి "తలవని తలంపు", ప్రభాపిక్చర్స్ వారి "జై భవాని", అరుణా ఫిల్మ్స్ వారి "పార్వతీ ప్రభావం", నాగేంద్ర ప్రొడక్షన్స్ వారి "జానపదకన్యా శాపరమేశ్వరీకథ", ఎన్. ఏ. టి. వారి "శ్రీకృష్ణ పాండవీయం"— జూపిటర్ పిక్చర్స్ వారి "వాల్మీకి"—సాయిరాజ్ ఫిల్మ్స్ వారి "ఎట్టిదేల— రివర్లీ ప్రొడక్షన్స్ వారి "పల్లకీలో పెళ్ళి", ఎస్. జి ఎస్ ఫిలింస్ వారి "భక్త కబీర్", గౌతమీ ప్రొడక్షన్స్ వారి "మహామంత్రి తిమ్మరుసు", పద్మిని చిత్రవారి "సతి కాదంబరి", సరస్వతీ మూవీస్ వారి "సింహాచల క్షేత్ర మహాత్మ్యం", అలంకార్ ఫిల్మ్స్ వారి "శ్రీశైలమహాత్మ్యం", సాధనా ప్రొడక్షన్స్ వారి "తోబుట్టువులు", శుభోదయ ఫిక్చర్స్ వారి "మనశాసనం" మయూరీ ప్రొడక్షన్స్ వారి "ప్రాణస్నేహితులు", నిర్మల్ చిత్ర వారి "ధాన్యమే ధనలక్ష్మి", లలితా ఫిల్మ్స్ వారి "లవకుశ", పద్మశ్రీ పిక్చర్స్ వారి "నిరసంపదలు", ప్రకాశ్ ప్రొడక్షన్స్ వారి "పురూరవ" (జయప్రద), బిఎమ్ మూవీస్ వారి "భాగస్తులు" విజయా ప్రొడక్షన్స్ వారి "మనిషి రాణ", కళాప్రపూర్ణ థియేటర్స్ వారి "ఇదుగుపొన్నగు" త్యాగరాజ్ ప్రొడక్షన్స్ వారి "సత్యహరిశ్చంద్ర మహాత్మ్యం" రాధా మూవీటోన్ వారి "ఖడ్గమృగము", బాబు మూవీస్ వారి "చిన్నన్న", రోజో ఫిల్మ్స్ వారి "అమ్మా-నాన్న", లలిత శివజ్యోతి ఫిల్మ్స్ వారి "రహస్యం" సంగీతా వారి "భేతాళసాంత్రికుడు", విజయలక్ష్మి ఫిల్మ్స్ వారి "భక్త తుకారాం", శ్రీరామాంజనేయ ప్రొడక్షన్స్ వారి "బ్రహ్మచారి", జి. వి. అయ్యర్స్ ప్రొడక్షన్స్ వారి "భూదానము", జెమినీ ప్రొడక్షన్స్ వారి "గయోపాఖ్యానం", కావ్య ప్రొడక్షన్స్ వారి "కన్యా-శేషా", సాఫీ ఫిల్మ్స్ వారి "భాగ్యవంతులు" ఎం. ఏ. వి వారి "ఎదురీత" మున్నగు చిత్రాలు ప్రొడక్షన్స్ నామకరణాలు తెలియని "ద్రౌపదీ వస్త్రాపహరణం", "తుమ్మెదమొల్ల", "కాశీ మజిలీ కథ", మున్నగు చిత్రాలు

చిత్రాలకు పేర్లుపెట్టని డి. బి. ఎస్. ప్రొడక్షన్స్-ప్రసాద్ ఆర్టు పిక్చర్స్, భరణీపిక్చర్స్, ప్రకృతి ఆర్ట్స్, రఘురామ్ ఫిలింస్, కంఠూఫిలింస్, సకళకళా ఫిలింస్ మున్నగు పెద్ద సంస్థలవారి తాజా చిత్రాలు, ఇంకా పేర్లు పెట్టని చిత్రాలనేకం నిర్మాణదశలో ఉన్నాయి.

వెండితెర నవల "ఇద్దరు మిత్రులు"

"ఇద్దరు మిత్రులు" వెండితెర నవల మా కార్యాలయానికి అందింది.

అన్నపూర్ణాబాబు శ్రీ డి. మధుసూదనరావు నాయకత్వాన, శ్రీ ఆదుర్తి సుబ్బారావు దర్శకత్వాన తయారయిన ఈ గత మాసం చివరలో విడుదలయిన 'ఇద్దరు మిత్రులు' చిత్రం లోని మాటలను, పాటలను పొందుపరచి ప్రముఖ కథా రచయిత శ్రీ ముళ్ళపూడి వెంకటరమణ ఈ నవలను బహుమనోజ్ఞంగా రూపొందించారు.

బెంగాలీ కథ 'తాసేరఘర్'కు ఆధారం చేసుకొని తెలుగు కథను శ్రీయుతులు నిర్మాత సుధుసూదనా ఫిల్మ్స్, దర్శకుడు శ్రీ ఆదుర్తి, శ్రీ కె విశ్వనాథ్ తయారుచేశారు. మాటలను శ్రీరమణి గంగాధరరావు, పాటలను శ్రీశ్రీ, ఆరుద్ర, దాశరథి, కొసరాజు రాశారు.

శ్రీ ముళ్ళపూడి వెంకటరమణగారు-వెండితెర నవలను రూపొందించడం మరి కొత్త పంథాను ప్రవేశపెట్టారు వారి వెండితెర నవలలు స్వతంత్ర రచనల వలెనే చక్కగా నడుస్తాయి.

చక్కటి ముఖచిత్రంతోనూ, 12 పేజీల పూర్తిగా బొమ్మలతోనూ, 172 పేజీలుగల ఈ నవల వెల 75 నయా పైసలు.

ప్రచురణకర్తలు : అన్నపూర్ణ పిక్చర్స్ మద్రాసు.

ప్రతులకు:
విశాలాంధ్ర ప్రచురణాలయం,
విజయవాడ-2.

విజయవాడ శ్రీ విజయా టాకీస్‌లో 'రష్యన్ చలనచిత్రోత్సవం'

అంతర్జాతీయ చలనచిత్రసంస్థ సహకారముతో రష్యన్ చలన చిత్రోత్సవం విజయవాడ విజయాటాకీసులో ఏర్పాటుచేయబడింది ఈ చిత్రోత్సవం రెండు వారాల క్రిందట విజయవాడ శ్రీ లీలామహల్‌లో జరిగినది పురజనుల కోరికపై మరల శ్రీ విజయాటాకీస్‌లో ఏర్పాటు చేయబడింది

జనవరి 21 వ తేదీన ఆర్ ఫ్లుగ్ 1 రోజు 8 ఆటలు, 22 వ తేదీ ఫస్టు 1 రోజు 8 ఆటలు, 23 వ మాసానుని పాట్లు 1 రోజు 8 ఆటలు, 24 వ, 25 వ, గగారిన్ అంతరిక్ష యాత్ర మరియు రష్యన్ సర్కస్ 2 రోజులు రోజూ 8 ఆటలు.

ఈ సంస్థ నవదలి సభ్యులకు క్లాస్ పాసులు ఇవ్వబడుతుంది.

ఏడుకొండలవాని బ్రహ్మోత్సవ చిత్రం

తిరుపతిలో శ్రీ వేంకటేశ్వరుని బ్రహ్మోత్సవములు గత సంవత్సరం అక్టోబరు 17-20 తేదీలనుధ్యశ్రీ ఎస్. కళ్యాణరావు ఆ కంపెనీవారు చలన చిత్రంగా తీశారు. ఈచిత్ర నిర్మాణానికి దేవస్థానము ఎక్స్టెన్షన్ ఆఫీసరు శ్రీ అన్నారావు అన్నివిధాల సహకరించారు.

ఈ చిత్రాన్ని ఈనెల 8 వ తేదీ పుదయం తిరుపతి ప్రతాప్ టాకీసువారు పత్రికలవారికి, పట్టణ ఉన్నతపదోద్యోగులకు చూపించారు. ఈ చిత్రంలో బ్రహ్మోత్సవములో పాటు, ఎగువ, దిగువ తిరుపతుల గుడిగోపురాలు, అలివేలు మంగాపుర క్షేత్రములు, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయము, శ్రీ పద్మావతి మహిళాశాల, పశువైద్యశాల అందమైన దృశ్యాలు కనుణమాపించారు. కొండపైన ఆహ్లాదకరమైన దృశ్యాలు, గరుడసేవ వెళ్ళిన యాత్రికుల వసతులు దిగువ తిరుపతిలో పంచవిధాలైన విద్యావసతులు చిత్రరూపకముగా చూపబడినవి.

ఈ చిత్రానికి దర్శకులు, నిర్మాతలు శ్రీ ఎస్. దుర్గారావు, వ్యాఖ్యానం నీలియను నమఃద్రాల, పద్యాలు పాటలు శ్రీ కుంటసాల.

చిత్రసమీక్ష

భాస్కర్ ప్రొడక్షనువారి

మోహినీ రుక్మాంగద

(ఏకాదశీ వ్రతమాహాత్మ్యం)

అయోధ్యరాజు రుక్మాంగదుడు (బాలయ్య) ఏకాదశీవ్రత నిష్ఠాపరుడు అతని కన్నివిధాల అనుకూలవతియైన భార్య సంధ్యావళీదేవి (కృష్ణకుమారి).

రుక్మాంగదుడు తన రాజ్యంలోని ప్రజలదేవకూడా ఏకాదశీ వ్రతాన్ని అనుష్ఠింప జేస్తున్నందున, పాపుల సంఖ్య తగ్గి, క్రమంగా యమభటులకు నిరుద్యోగం కలిగింది పనిలేని కొలువు ఎందుకని యమధర్మరాజు (మిక్కిలినేని) కోపంవచ్చి బ్రహ్మదేవునితో సంగతి తెలిపాడు ఆయన అసామాన్య సౌందర్యరాశి మోహిని (జమున) ని సృష్టించి రుక్మాంగదుని వ్రతభంగం కొరకు పంపించాడు.

వేటకు వచ్చిన రాజు అడవిలో మోహినిని చూచి ఆమె మాట కట్టి ఎదురుచెప్పనని మాటయిచ్చి గాంధర్వ వివాహం చేసుకొన్నాడు.

కాని రుక్మాంగదుని కుటుంబసభ్యుల సౌజన్యానికి కరిగిపోయిన మోహినిని యమధర్మరాజు, బ్రహ్మదేవుడు గద్దించారు.

ఒక ఏకాదశివాడు వ్రతాన్ని విరమించి తనతో శాలం గడపాలని రాజును మోహిని అడిగింది కట్టుబట్టింది లేదా కొడుకైన ధర్మాంగదుని (మాస్టరుగోపి) కిరన్నను పరీక్షించాలని ప్రత్యాన్నాయం పెట్టింది చివరకు రాజు కొడుకును నరకటానికి తయారయ్యాడు ఇంతలో నారదుడు (కాంతారావు), యముడు వచ్చి విషయం తెలిపి నిలుపుశారు. యముడు చెంపలు బాయించుకొన్నాడు

అయినా అసలు నాటకధార బ్రహ్మదేవుడు వచ్చి చెంపలు వేసుకొని క్షమాపణ పోవటంలోద్వనిని అభిప్రాయం మేమో తెలియదు. ఎందుకంటే యముడు కేవలం విషయాన్ని నిరూపించి బ్రహ్మతో పని అంతా చేయించాడు

రుక్మాంగదునిపై రచయిత చెప్పించినట్లు శిక్షావ్యవస్థ తిరిగి శిక్షలు వేయకుండా చూచేందుకేర్పడిందేగాని, దాని కొరకై పాపులు కావాలనటం అర్థరహితం. ఈ అర్థరహితాన్ని తెలిసికొని బ్రహ్మతో రుక్మాంగదునికి క్షమాభిక్ష పెప్పించకపోవటం కెత్తిగా వుంది.

నటీనటులు అంతా బాగా నటించారు. బాలయ్య జమున మరి ఆ పాత్రలకు సరిపోయారు. సాటాయిలు, పాటలు బాగున్నాయి.

ఇంకా విదూషకుడుగా రేలంగి, చంపకగా బాలసరస్వతి, సుందరరావు సూర్యకాంతం (గెస్టు), చదలవాడ, కుటుమూరి, రీటా మున్నగువారు నటించారు.

నిర్మాత: కోటేశ్వరరావు భాస్కరరావు దర్శకుడు: కె ఎస్ ప్రకాశరావు, సంగీతం. ఘంటసాల, రచన: డి. వి. నరసరాజు, బి ఏ నృత్యం వెంపటి చినసత్యం

"రంగోలి"

కిషోర్‌కుమార్, వైజయంతీమాల, కృష్ణకుమార్, సాధనాచౌదరి, నజీర్ హుసేన్, సుర్గాఖోటే, జీవన్, ధుమాల్ మొదలగువారు నటించిన నిర్మాత రాజేంద్రసింగ్ బేడీ చిత్రం "రంగోలి" పెప్సాయి విడుదలకు సిద్ధంగా వున్నది. దృశ్యత్వం అనురకుమార్, ఫోటోగ్రఫీ వైకుంట్ ఈ చిత్రానికి కంపోజ్ జైకిషన్ సంగీతాన్ని కూర్చారు. ఫిబ్రవరి నెలాఖరులో విడుదల చేయదలచినట్లు శ్రీ దుర్గా ఫిలింస్ వారు తెలియజేస్తున్నారు.

తాడేపల్లిగూడెంలో కొత్త థియేటరు

ఇటీవల తాడేపల్లిగూడెంలో ప్రొడ్యూసరు యర్రా అప్పారావుగారు నిర్మించే శ్రీ సాయిబాబా టాకీస్ కు కంకుస్థాపన జరిగింది పురప్రముఖులు పలువురు హాజరైనారు.

మేనత్త

శ్రీ పుష్పమీనా పిక్చర్స్ ప్రయోజకులు లిమిటెడ్ సంస్థవారు "మేనత్త" అనే సాంఘికచిత్రాన్ని నిర్మించబోతున్నారు. ఈ చిత్రాన్ని కొల్హాపూర్‌లోని శ్రీ ప్రఫుల్ల స్టూడియోలో తీస్తారని తెలుస్తోంది. నిర్మాత వండూరి నరసింహం, దర్శకుడు శ్రీ యస్ భరతరావ్.

రుక్మిణీ కళ్యాణం

మాతృకంగా నె కొల్పబడిన "అనూరాధ" ఫిల్మ్స్ వారు "రుక్మిణీ కళ్యాణం" చిత్రాన్ని తీయడానికి సన్నాహాలను చేస్తున్నారు. త్వరలోనే పెట్టు మీదికి వెళ్ళబోయే ఈ చిత్రానికి నిర్మాత శ్రీ ఆర్ వి రమణమూర్తి, దర్శకుడు శ్రీ యస్. యస్ ఆచార్య

ప్రాణ స్నేహితులు

మయూరీ ప్రొడక్షన్స్ వారి తొలి చిత్రం "ప్రాణ స్నేహితులు" తాలూకు షూటింగు రీళ్ళు హైదరాబాద్‌లోని పాథి స్టూడియోలో తయారుచేశారు కృష్ణకుమారి, కాంతారావు, రేలంగి, గిరిజ నటిస్తున్న ఈ చిత్రానికి దర్శకుడు శ్రీ యస్. రజనీకాంత్.

నవీన కళాకారుడి పాత్ర

ఈనాటి మానవ జీవితంలో పూర్వశిలా యుగంనాటి లక్షణాలు మొదలుకొని అంతరిక్షయానం వరకూ మనకు కనిపించిన విధంగానే కళలను గురించిన భావాలు అనేక యుగాలకు చెందినవి ఈనాడు మనం వింటున్నాం, చదువుతున్నాం. ఈ భావాలు ఈనాటివాళ్లు సృష్టించినవికావు, వీటిలో కొన్ని అనాదిగా వస్తున్నవి. అందుకల్ల అవి చలనంలేకుండా శాశ్వతంగా నిలిచి ఉండాలని భావించేవారు కూడా ఉన్నారు. ఋషి కానివాడు కావ్యం రచించకూడదు; అష్టాదశ వర్ణనలుగలదే కావ్యం; నాయకుడు నాలుగు కాలు గ్రీవులలో ఒకడై ఉండాలి - ఇటువంటి పాత కాలపు భావాలను ఒక చోట పోగు చేసి కట్టయితే ఈ కాలంలో పెలుపడుతున్నది సాహిత్యమే కాదని క్షణంలో తేలిపోతుంది

అందుచేత, కాలధర్మాన్ని సాంఘిక పరిణామాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ కాలపు కళాకారుడు నిర్వహించవలసిన పాత్రను గురించి కొన్ని విస్పష్టమైన అభిప్రాయాలు ఏర్పరచుకోవటం మంచిది ఇటువంటి అభిప్రాయాలులేని కొరత కళాకారులను, విమర్శకులను కూడా బాధిస్తున్నది. అందుచేత ఈ కళాకారుడి పాత్ర గురించి కొంత చర్చ జరగటమూ, అందులో పదిమంది తమ అభిప్రాయాలను వ్యక్తం చెయ్యటమూ అవసరం నా దృష్టిగా కళలకుండదగిన ప్రయోజనాన్ని గురించి అవగాహనదారికి సమస్యలన్నా అభిప్రాయాలు ప్రకటిస్తూనే ఉన్నాను కళాకారుడి పాత్రగురించి కొన్ని స్థూలమైన అంశాలు ఇప్పుడు చెప్తాను.

మొట్టమొదటగా ఒక విషయం స్పష్టంచెయ్యటం అవసరం. కళలు కేవలం వినోదం కోసమనీ, సంఘంలో సమస్యలు గురించీ, సంతోషనిరోధం గురించీ రేడియోలో నాటికలు వింటున్నాం దూరదర్శనిలో అగ్నిపరీక్షమైన కళాప్రావీణ్యం కలవారు సినిమా ప్రేక్షకులకు వినోదం కలగించటానికి తరుణకథలను ధారపోస్తున్నారు కాదా? ముఖ్యమైన విషయం మేరుంటే, కళాకారుడు నిర్వహించవలసినపాత్ర అదికాదని మనం తెలుసుకుంటేచాలు.

వెనకటి సమాజంలో ఒకంతకు మార్పు జరిగేదికాదు. అయిదువేల ఏళ్ళక్రితం మొహంజోదారో నగరంలో వెయ్యి సంవత్సరాలపాటు ప్రజల జీవితాల్లో ఎలాటి మార్పులూ లేవని పురాతత్వవేత్తలు కడూరంగా చెబుతున్నారు. మన తాతముత్తాతల కాలంలో కూడా జీవితంలోమార్పు ఏమాత్రం జరిగినా మితంగానే ఉండేది.

ఇప్పుడో జీవితం మూరడమోగాక విస్తృతం కూడా అవుతూ వస్తున్నది వృత్తులు పెరిగాయి. సంపదను ఉత్పత్తి చెయ్యటంలో క్రమవిధానాలు పెరిగాయి. శాస్త్రవిజ్ఞానంలో రోజురోజుకో కొత్తశాఖ వెలుస్తున్నది. ఇలా విధంగా సంఘంయొక్క కార్యకలాపాలు పెరుగుతున్నాయి. ఒక వ్యక్తి వ్యక్తులతో సంబంధం ఉండినవనులు ఈనాడు సంఘాలకు సంబంధించాయి. ఒక వ్యక్తి రాజు ఏలేనాడు పరిపాలనలో సహాయపడడానికి మంత్రులూ, దండనాయకులూ, సేనానులూ, పురోహితులూ వగయిరా వుండేవారు. వీరందరూ రాజుకు లోబడి ప్రజలపై పెత్తనం చెలాయించేవారు ఏనాడో రచించిన మనుస్మృతి, పరాశరధర్మశాస్త్రములు ఆధారంతోనూ, తాను సృష్టించుకొన్న నియమాలతోనూ రాజు పాలించేవాడు ఈనాడు పరిపాలన సాగించేవాళ్ళను ప్రజలు ఎన్నుకుంటారు. పరిపాలనాయంత్రం చాలా భారంగా వుంటుంది. ఇందులో ప్రతి పౌరుడూ ప్రజలకు బాధ్యులే. తరుణ వచ్చినప్పుడు పదవీభ్రష్టులను చేసే మరి ప్రజలకేతిలో ఉన్నది. దాన్ని సరిగా ఉపయోగించుకునే శక్తి ప్రజలకు ఉండాలి. అందుకంటే సరేమో లేదు ఈ కాలంలో ప్రజాప్రతినిధులు ప్రజలపైన ధాష్టీకం చూపిస్తే, వారి ధాష్టీకాన్ని అణచిపోవటం ప్రజల తప్పవుతుంది.

సంఘానికి అవసరమైనవీ, ధర్మబద్ధమైనవీ నిర్ణయించేవి చట్టాలు. ఈ చట్టాలను కూడా ప్రజాప్రతినిధులే తయారుచేస్తున్నారు. ఏ చట్టంగానైనా లోపాలుంటే సవరణ చేస్తారు కాలానుగుణంగా కొన్ని చట్టాలు నిరుపయోగమైతే వాటిని మారుస్తారు. అవసరాన్ని బట్టి కొత్తచట్టాలు కూడా చేస్తారు ఈ కార్యకలాపాలన్నీ ప్రజల అస్తిత్వానికీ, సౌభాగ్యానికీ అనుకూలంగా జరగాలి. అదే ఈ యుగపు ధర్మం.

ఈ పరిస్థితిలో కళాకారుడు తన కళలద్వారా నీతిబోధ, ధర్మబోధ చెయ్యటం నిరుపయోగం అయితే, నైతికదృష్టి ధార్మికదృష్టి లేని కళలు కూడా సంఘానికి నిరుపయోగమే. మనుషుల జీవితాలలోని వాస్తవ సంఘర్షణ వెనక నైతిక ధార్మిక సమస్యల విధిగా ఉంటాయి. పూటకి టికాణా లేనివాడు చేలుకొడతాడు నిరుద్యోగి రాజ్యాధికారం పోషించటానికి గానూ ఇతరుల పొరపాట్లు లన్నీ ఉద్యోగం యిచ్చేవాడికి సమర్పిస్తాడు. ఈ కాలపు దారిద్ర్యం వ్యక్తియొక్క పోరాటశక్తినుండల్ల ఏర్పడేదికాదు - అది సాంఘికమైనది. సంఘధర్మంలో లోటు ఉండటంవల్ల ఏర్పడుతుంది.

కిట్టాంత రీత్యా ప్రజాయుగంలో రాజకీయ పార్టీలన్నీ పౌరులకే అయినప్పటికీ, ఆసిద్ధాంతం ఎన్నడూ సరిగా అమలు జరగదు. దాని ఫలితంగా సంఘంలో అధర్మమూ, అనీతీ నూరుగట్టుకుంటాయి. దుర్బలమైన శరీరంలో రోగక్రిములు చేరినట్టు.

ఇటువంటి సంఘవ్యాధులు ప్రజా చైతన్యంతో తప్ప నిర్మూలం కావు - శరీర వ్యాధులు శరీరంలోని జీవకణాల చైతన్యంతో తప్ప నిర్మూలం కాట్టు. ఏ ఒకడో ఈ సంఘ వ్యాధులతో పోరాడి నిర్మూలించలేడు ఏ ప్రభుత్వ శాఖలనో మనకు పని ఏదో శాఖలకి ఊటుంది ఎవడికో తడి చేస్తే తప్ప ఆపని కాదు ఇది అక్షరసత్యమే. కాని మనం మన పని మానుకొని ఈ "తడి" పద్ధతితో పోరాడటం సాధ్యమవుతుందా? ప్రజాజీవితంలో ఏర్పడే సాంఘిక సమస్యలకు సమిష్టిగానే పరిష్కారం జరగాలి కరపాలకాయంత్రాన్ని నడిపేవారే ప్రోత్సహించే అవినీతికి ప్రజాచైతన్యం, నిప్పు మరేదీ అరికట్టలేదు దాన్నే విప్లవాత్మకమైన చైతన్యం అంటారు

ఇటువంటి చైతన్యం రాజకీయ చైతన్యం రూపం పొందేముందు భావ చైతన్యంగా పెరిగితీరాలి ఇందుకు బీజాలు వేయగలవారు కళాకారులే విప్లవ చైతన్యానికి భావబీజాలు వేసే పని కళాకారులు చెయ్యకపోతే మరెవరూ చేసేవారుండరు.

కళాకారుడు ఈపనిని ఎట్లా చేస్తాడు? జీవితంలోని నైతిక, ధార్మిక దోషాలను "8-డి"లో చూపిస్తాడు.

"8-డి" పరిణతి గురించి క్లుప్తంగా జ్ఞాపకం చేస్తాను. ప్రపంచం ఒక్కటంటికో చూసిన దానికన్నా రెండు కళ్ళతోనూ చూసినప్పుడు మరింత "వాస్తవ"గా కనుపడుతుంది దీన్ని ఎరయిన క్షణంలో రంజాలు చేసుకోవచ్చు. చిత్రంలోనున్న శిల్ప ప్రతిపత్తి మరింత "వాస్తవం", శిల్ప ప్రతిపత్తి 8-డి, చిత్రంలో 2-డి)

నిత్య జీవితంలో మనం సైతికధార్మిక సమస్యలను ఒకటికంటే మూసాం, అది స్వార్థచేష్టం కావచ్చు పెద్ద బోధనాలు ఉండి లంగాలుకట్టి లక్షలు కడిస్తుంటే వాకిది ప్రయోజకత్వంగా కనిపిస్తుందని అనిపిస్తుంది ఇలాగే ఎవరి "గుడ్డి" కన్నూ వారికి ఉంటుంది కళాకారుడు జీవితాన్ని "గుంటి" కంటితో చూడటమేగాక దాన్ని మనకు ఎరవిస్తాడు. అగ్నిపర్వత ముఖాలనూ, సరయూ కాలాలనూ మనం ఏఫోటోలోనోచూసి వాటిని గురించి తెలుసుకున్నామనుకుంటాం కాని వాటిని వీక్లీరీయా స్టోరులోనో, 8-డి లోనో చూడకపోతుంది మనకు అసలైన వాటి స్వరూపం తెలిసివచ్చి మనసుకు చెప్పగలిగి ఉండకపోవచ్చు

జీవితాన్ని 8-డిలో చూపించటమే కళాకారుడు చేసేపని. ఈ పనిని ఏశాస్త్రజ్ఞుడూ చేయలేడు; ఒక శ్రీ శ్రీ చేయగలడు, ఒక బుల్లారెడ్డి చేయగలడు, ఒక రాదాకొండ విశ్వనాథశాస్త్రి రావుల్లు రావుచంద్రారెడ్డి చేయగలరు.

చూస్తానులే!

కాంగ్రెసు అన్నావు
కారేసు కొచ్చావు
ఓటు ఓటన్నావు
ఓటివ్వమన్నావు
కాంగ్రేసుపార్టికే
కోడెడ్డ మార్కుకే
ఓటేస్తే సీకేమి
లోటు దదన్నావు
యిళ్ళేమొ అన్నావు
గుళ్ళేమొ అన్నావు
విద్యయని అన్నావు
వైద్యమని అన్నావు
లంచగొండ్లను యిక
చించుతానన్నావు
పెట్టుబడి దారులిక
మట్టేను అన్నావు
బంజర్ల నన్నింటి
పంచుతానన్నావు
కరువుండదన్నావు
పరువుంటుదన్నావు
నీ మాట నమ్మేసి
నేనేమొ ఓటివ్వ
నీకెక్కి నీవేమొ
సూటు బూటూ వేసి
నాటుదొరనంటావ
నాకేమిటుంటావ
ఓటరును నేనేసి
నీటుగా పోతావ
ఓడమల్లయ్యంటు
ఏరుదాటి నీవు
బోడిమల్లయ్యంటు
ఓడదిగి పోతావ
జంకి గొంకూలేక
కంకి కొడవలికేసు
యీసారి నా ఓటు
వేసి చూస్తానుమరి
ఈసారి నీ వెట్టు
వస్తావో చూస్తాను!

పొన్నకల్లు

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

కళాకారుల ఉనికి మనకి ప్రజల విశ్వాసపరాలను తీర్చడంమీదనే ఆధారపడుతుందనే మేము ఒప్పుకోను నా దృష్టిలో అది తుచ్ఛమైన సిద్ధాంతం. కళలు జీవితానుసారులు. ధర్మానికి వైద్యులూ, ఉపాధ్యాయులూ, ఇంజనీర్లూ మొదలైనవారు ఎంత అవసరమో కళాకారులుకూడా అంత అవసరం. కళాకారుల మనుగడ పరాధీనమైన సంఘంలో విశ్వాసం ఉండటానికి నీలం లేదు ఈ విషయం మనసులో పెట్టుకుని మనం కళాకారుడి పాత్రను నిర్ణయించాలి.

(కళాకారుడు ప్రజలకు వినోదం కలిగించాలనీ, ఈ ఆశయాన్ని ఎత్తి భాగా సాధించడానికి అంతరాత్మకూ వానికి అర్హతనీ భగవంతుడు ఎక్కడా అని ఉండలేదు ఈ వైఖరి సినిమా వ్యాపారమూ ప్రేరణం గనిపిస్తుంది—అది కూడా స్వంతాభివృద్ధితో సంఘంలో సినిమా ప్రాధాన్యాన్ని గుర్తించి సంఖ్యా అనర్హులైనవారి గత కళాకారుడు నిర్వహించవలసిన సాంఘిక పాత్రను ప్రాధాన్యపర్చలాభాపేక్ష ఆధారంతో నిర్వహించటం అసమంజసం.)

సూటిగా స్పష్టంగా గ్రహించదగిన రెండు విషయాలు ఏమంటే, కళాకారుడు నిర్వహించవలసిన పాత్ర విస్తృతంగా ఉండాలి; సాంఘిక కార్యకలాపాలలో పాల్గొనే అవకాశముండి చేసే అనేకపనులలో కళాకారుడిపని కూడా ఒకటిగా ఉండాలి; ఇతరులు చేసేపని మరవకుండా చేసేదిగాని దైవుండాలి. కళాకారుడొకవాడు రాజకీయవాది అయి ఉండవచ్చు, శాసనసభ్యుడుకాయివుండవచ్చు, ఉపాధ్యాయుడై వుండవచ్చు; కాని రాజకీయవాది దృష్టితోగాని, శాసనకర్త దృష్టితోగాని, బోధకుడి దృష్టితోగాని కళలను వృష్టించరాదు. "పందకర్ణ (పణాళికను గురించి ఒక పద్యం రాయమని కవిని ఎలా ఆజ్ఞాపించగలం?" అని స్టాలిన్ ఎవరితో నో అన్నట్లు జ్ఞాపకం అలా. ఆదేశించటం ఏమంత కష్టంకాదు. పొదుపు ఉద్యమం గురించీ, పరిపాలనాయంత్రం గురించీ రేడియోలో నాటికలు వింటున్నాం

"గంగా - జమున" హిందీ పంచరంగుల చిత్రంలో దిలీప్‌కుమార్

జాగృతి చిత్రంవారి "వదండి ముందుకు"లో జగ్గయ్య.

రక్తభూమి

[3 వ పేజీ తరువాయి]

ప్రారంభించాడు. కనీసం తన కూలీలకైనా కన్నత్తి చూడకుండా దృష్టి నంతనీ కుంటుబాటుకేంద్రీకరించాడు

పొయింత్రం పూడ్చుయ్యే వరకూ కుజబారావు యిక్కడే వున్నాడు ఆ తర్వాత అందరూ యింటికి వెళ్ళిపోయారు. భద్రయ్య అంతకన్నా ఏమీ చెయ్యలేక తనూ వెళ్ళిపోయాడు.

ఆయన్నాడు సంగులు ఒక్కడే కుంటదగ్గర కొచ్చాడు కుంటను ఒక్కసారి కలయజూచి తన కండ్లను తానే నమ్మలేక పోయాడు. కుంట నిండుగా ఎక్కడ చూచినా మలబంటి వరకూ నీరు నిండివుంది ఏ కొల్లేడి! ఒక్క పూడ్పు పెంక్కాలు కనిపించటంలేదు. అసలు పూడ్పు వుందో లేదో అని దిగాడు బొడ్డుదరకూ నీళ్ళుకొచ్చాయి చేతిలో జేసి ఒకటి రెండు పెంక్కాలు పైకి తీశాడు పెంక్కాలు సూచి పోయాయి! ఇంకొక్కరోజు ఇలాగే నీరు నిలవుంటే పెంక్కాలు బాగా నల్లి పోతాయనుకొన్నాడు గత రోజులేం ఇంత నీరు ఎలాగొచ్చిందో, వచ్చి నీరు ఎందుకని ఎటూ కదలక నిలబడి వుందో వాడికి బోధపడలేదు. ఇటు పుత్రవియోగపు బాధ్యతను ఎప్పుడు త్రవ్వాలో ఏమో పైనుంచి భవిష్యత్ చేలుచుధ్యాన "దేవుడు" పేరు పెద్దలోదాలా త్రవ్వాలని తీసుకుందామా నీరు పరిగెత్తివచ్చి తగులుతూ పడుతుంది. ఆ ప్రవాహాన్ని అని కట్టలేనంత దుస్సాధ్యంగా దూకేసుతోంది. ఆ నీరు ఎక్కణ్ణుంచి వస్తుందో నని దానిపెంటనే పడిచిపోకుండా వాడు నుంచి నీరు పనిబట్టుకు చేసుకొంటే నలిపి పట్టు సుష్టంగా కనబడుతోంది వాడు లోకి వచ్చి చేతాల్వపెంబడే వెళ్ళాడు అలా పడ్డగానూవున్న నల్లచెట్టుకూడా వెళ్లి ఆగిపోయింది అది అక్కణ్ణుంచి పుట్టించింది! నల్లచెట్టునీరు తూచుకొంచి సుడులుతిరిగి యీ కాల్వలోకి దూకిపడుతోంది సుంగులు జాగ్రత్తగా కట్టిపేద్దా అని దిగబోయేసరికి వెనకనుంచి వాడ